# ప్రజాజ్యోతి



నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 26 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 5




# నేడే మహాశివరాత్రి పర్వదినం

## సర్వం సిద్ధంగా ముస్తాబైన ఆలయాలు

రామారెడ్డి ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి) ప్రతి ఏడాది ఫాల్గుణ మాసంలోనీ కృష్ణ పక్ష చతుర్దశి తిథి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ఉంటారు. పరమశివుడు, పార్వతి అమ్మవారి కళ్యాణం జరిగినట్లు పురాణాలలో ఉంది.మహాశివరాత్రి రోజున శివుని అనుగ్రహం మరియు ఆశీర్వాదం పొందడానికి చాలా ప్రత్యేకమైనదిగా పెద్దవారు భావిస్తారు.

**మహాశివరాత్రి రోజు ప్రత్యేక పూజా విధానం...!**

హిందూ పంచాంగం ప్రకారం మహాశివరాత్రి శుభ సమయం  మార్చ్ 08న ఉదయం 8.02 నిమిషముల నుంచి మసటి రోజు మార్చ్ 09వ తేదీ సాయంత్రం నాలుగు గంటల 18 నిమిషముల వరకు ఉంటుంది.అదే సమయంలో ఉపవాసం మార్చ్ 08 ఉదయం 6.10 నిమిషాల నుంచి మధ్యాహ్నం రెండు గంటల 40 నిమిషాల వరకు పాటిస్తారు.ఈ సారి మహాశివరాత్రి మార్చ్ 08 2024 న మరియు శని ప్రదోష వ్రతం కూడా అదే సమయంలో ఆచరిస్తూఉంటారు.మహాశివరాత్రి రోజున శివుని విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేయాలి.ఆ సమయంలో నీటిలో కాస్త కుంకుమ పువ్వు వేసి, కుంకుమ లేకపోతే పాలతో అభిషేకం చేయడం మంచిది.మహాశివరాత్రి రోజు రాత్రి అంతా దీపం వెలిగించాలి శివునికి తెల్లచందనం తిలకం ఎంతో ఇష్టం.ఆ తర్వాత తులసి, జాజికాయ, ఉమ్మెత్త పువ్వులు, పండ్లు, పాయసం, తమలపాకులు, పరిమళ ద్రవ్యాలు సమర్పించడం మంచిది.ఆ తర్వాత శివుడు, పార్వతి తల్లికి పాయసం సమర్పించాలి.వీటిని నైవేద్యంగా సమర్పించిన తర్వాత ఓం నమో భగవతే రుద్రాయ, ఓం నమః శివాయ రుద్రాయ శాంభవాయ భవానీపతయే నమో నమః అనే మంత్రాన్ని జపించాలి ఈరోజు నా శివపురాన్ని పాటించడం ఎంతో మంచిది.

**మహాశివరాత్రి  ప్రాముఖ్యత ఎందుకు జరుపుకుంటారు..?**

మహాశివరాత్రి ఎందుకు జరుపుకుంటారన్న దానికి సంబంధించి పురాణాల్లో అనేక కథలున్నాయి. మహాశివరాత్రి అనేది శివుడు సృష్టిని కాపాడేందుకు తాండవ నృత్యం చేసిన రోజని కొన్ని పురాణాలు చెబితే, శివుడు, పార్వతీ దేవిని వివాహం చేసుకున్న రోజని మరికొన్ని చెబుతున్నాయి. ఒక కథ ప్రకారం సముద్ర మథనంలో ఉద్భవించిన గరళం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని భావించి ..మిగతా 2లో

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

2





శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో

# అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2

# నేడే మహాశివరాత్రి పర్వదినం

మొదటి పేజీ తరువాయి...

కొందరు దేవతలు, రాక్షసులు సాయం కోసం శివుని వద్దకు వెళ్తారు. అప్పుడు సృష్టి వినాశనాన్ని నివారించేందుకు సముద్రం చిమ్మే విషాన్ని ..మిగతా 2లోశివుడు గరళంలో దాచుకుంటాడు. అప్పట్నుంచి శివుని కంఠం నీలి రంగులోకి మారిపోయిందని కొందరు చెబుతూ ఉంటారు. అంతే కాదు అందుకే శివునికి నీల కంఠ అన్న పేరు వచ్చిందని నమ్ముతారు.

### ఉపవాసం ఎలా చేస్తారు....?

మహా శివరాత్రిని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలు భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. అయితే ఈ రోజున చాలా మంది భక్తులు శివ లింగానికి పాలు, చందనం, నెయ్యి, పంచదార తదితర వస్తువులతో అభిషేకం చేస్తూ, శివార్చన నిర్వహిస్తారు. శివ భక్తులు 24గంటలు ఉపవాస దీక్ష, జాగారం చేసి మరుసటి రోజు ఉదయం దీక్షను విరమిస్తారు. మహా శివరాత్రిని ఎక్కువగా రాత్రిపూట ఘనంగా జరుపుకుంటారు. అందుకే మిగతా పండుగల కంటే ఈ పండుగ భిన్నంగా ఉంటుంది.భక్తులు ఉపవాసం ఉంటూనే రాగులు, సాబుదానా, పండ్లు తదితర సాత్విక ఆహారాన్ని తీసుకుంటారు. మరికొందరు రోజంతా చుక్క నీరు కూడా తీసుకోకుండా కఠినమైన 'నిర్జల' వ్రతాన్ని అనుసరిస్తారు. అయితే ఈ ఉపవాసాలు అనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు లేదా గర్భిణులకు మంచివి కావని వైద్యులు చెబుతుంటారు. భక్తులు మహాశివరాత్రి ఉపవాసం రోజున తేలికపాటి శాకాహారం మాత్రమే తీసుకోవాలి. ఉపవాసం ఉన్నవారు పండుగ ముందు రోజు ఒక్కసారి మాత్రమే తినాలి. మరుసటి రోజు ఉదయం నుంచి తరువాతి రోజు ఉదయం వరకు ఉపవాసం ఉంటానని 'సంకల్పం' తీసుకోవాలి . మరుసటి రోజు సూర్యోదయం తర్వాత మాత్రమే ఉపవాసాన్ని విరమించాలి

### ఉపవాసం చేసేటపుడు గుర్తుంచుకోవాల్సిన విషయాలు...!

ఉపవాసం రోజున సూర్యోదయం కంటే ముందే నిద్ర లేవాలి,తలస్నానం చేసి శుభ్రమైన తెల్లని దుస్తులను ధరించాలి.రోజంతా ఓం నమః శివాయ అనే జపాన్ని పఠిస్తూ ఉండాలి.



ఉపవాసం చేసే భక్తులు శివ పూజకు ముందు మరోసారి సాయంత్రం స్నానం చేయాలి. మరుసటి రోజు ఉదయం మళ్లీ స్నానం చేసి, పూజ చేసి తమ ఉపవాసాన్ని విరమించాలి. శివునికి పాలు, ధాతుర పుష్పాలు, చందనం, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార తదితరాలను నైవేద్యంగా సమర్పించవచ్చు. పంచాంగం ప్రకారం వ్రత ఫలితం దక్కాలంటే తెల్లవారుజామున చతుర్థశి తిథి ముగిస్తుండగా ఉపవాసం విరమించాలి.

### శివరాత్రి రోజు తినకూడనివి...!

బియ్యం, గోధుమలు లేదా పప్పులతో చేసిన ఆహార పదార్థాలు,వెల్లులి, ఉల్లిపాయలు, మాంసాహారం, ముఖ్యంగా

శివలింగానికి కొబ్బరి నీళ్లు నైవేద్యంగా సమర్పించడం మంచిది కాదు. అని పండితులు తెలుపుతున్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని
# గెలిపించండి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.** కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పుట్కూరి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం న్యాయ వాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరఫున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్న అన్నారు.



## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25( ప్రజాజ్యోతి):** కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని ఓ గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింది తండాలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హాజీపూర్ పంచాయతీ పరిధిలోని కట్టకింది తండాకు చెందిన కడావత్ రెడ్య (26), అతని తండ్రి కడావత్ చందర్ కు గత కొంతకాలంగా తండ్రి పోషణ విషయమై చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవల నేపథ్యంలో మంగళవారం ఉదయం ఆ తాండ పెద్దల సమక్షంలో పంచాయతీ మాట్లాడుతుండగా తండ్రీ కొడుకుల మధ్య మాట మాట పెరిగి గొడవ జరిగింది. దీంతో క్షణికావేశంలో రెడ్యా మనస్థాపం చెంది ఉదయం 11 గంటలకు వారి పొలంలో గల టేకు చెట్టుకు వైరుతో ఉరివేసుకొని చనిపోయాడు. అనంతరం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించారు. మృతుని భార్య కడావత్ శాంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు కలరు.

## కుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.** సైకిల్ తొక్కుతూ ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు కుంటలో పడి మృతి చెందిన ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్పల్లిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. ఇందిరానగర్ కాలనీకి చెందిన జగన్నాథం శివ (10), కుంభ సంతోష్(8) మంగళవారం ఉదయం సైకిల్ తొక్కుతూ ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో పల్లెవాని కుంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. అటువైపుగా వెళ్లిన కొందరు గమనించి కాలనీవాసులకు సమాచారం అందించారు. చిన్నారుల మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



### శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో
# అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి
## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.** స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నాడు మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

# నేటి నుంచి త్రిలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

## నాలుగు రోజుల పాటు కొనసాగనున్న ఈ ఉత్సవాలు

**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల మహిమాన్విత శైవ క్షేత్రమైన త్రిలింగేశ్వరా ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు బుధవారం భక్తకన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభంకానున్నాయి.నాలుగు రోజుల పాటు జరిగే శిమహా శివరాత్రి ఉత్సవాలకు తాండూర్ త్రిలింగేశ్వర ఆలయం సర్వాంగసుందరంగా ముస్తాబైంది ఆలయాన్నివిద్యుత్ దీపాలతో,రంగ వల్లులతో అలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం నుంచి అభిషేకాలు రాత్రి తెల్లవార్లూ భజన మరియు జాగరణ కార్యక్రమం,గురువారం అభిషేకాలు సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన రాత్రి తెల్లవార్లు భజన మరియు సంగీత కార్యక్రమాలు,శుక్రవారం సాయంత్రం సినీ ఆర్టిస్టులచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఉదయం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహిస్తామని శనివారం పూర్ణాహుతి మరియు ఖిని మహారాజు గారి సందేశం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు తెలిపారు.బుధవారం నుంచి మార్చి1వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మహా శివరాత్రి సందర్భంగా ఏటా అలలయంలో ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఉత్సవాలను తిలకించేందుకు మండలంలో ఆయా గ్రామాల ప్రజలతో పాటు ఇతర జిల్లాలనుంచి ప్రజలు విచ్చేస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





# అటవీ నిప్పుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామంలో అటవీ నిప్పు పై అవగాహన కార్యక్రమం అటవీ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు అటవీలోకి వెళుతున్నప్పుడు వారి వెంట అగ్ని ప్రమాదానికి కారణమైన వస్తువులు తీసుకువెళ్లకూడదని,పశువుల కాపరులు మేకల కాపరులు,అడవిలోకి వెళ్ళినప్పుడు నిప్పు పెట్టే కార్యక్రమాలను చేయవద్దని, అటవీ పెరిగితేనే వాతావరణం బాగుంటుందని,వర్షాలు సకాలంలో కురుస్తాయని, అడవిలోని చెట్లను నరకకుండా,అటవీకి నిప్పు పెట్టకుండా ప్రజలు చూడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది రవికుమార్, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

## బిజెపి నాయకుల ప్రచారం

**తాడ్వాయి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల చివరి రోజు ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి చిన్నమైల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు. ఎమ్మెల్సీ ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థిని గ్రాడ్యుయేట్లు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పత్తి రమేష్, మసుల రమేష్ , మూగ రాజు, గుండ్రెడ్డి రాజిరెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ వినోదను సస్పెండ్ చేయాలి

## అంగన్వాడీ టీచర్స్ ఆయాల జోలికొస్తే ఊరుకోం

## కే చంద్రశేఖర్ సిఐటియు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.** జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ వినోదను సస్పెండ్ చేయాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి పిడి ప్రమీల ఆ విషయంపై మంగళవారం వినతి అందజేయడం జరిగిందన్నారు. జుక్కల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోదను అక్కడి టీచర్లులు, ఆయలు భరించే లేని స్థితిలో లేరనీ, ఆమె వేధింపులు ఆ స్థాయిలో ఉన్నాయని ఆమెను భరించలేక ఆమె మీద అనేక ఫిర్యాదులు వస్తే గతంలో మద్నూర్ సెక్టరు, డోంగ్లి సెక్టర్ లో ఈమె వేధింపులు భరించలేక పనిష్మెంట్ గా అక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేశారన్నారు. ప్రస్తుతం జుక్కల్ లో ఆమె వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ఏకంగా 32 మంది టీచర్లు ఒక్కరోజు జీతాలు అక్రమంగా తప్పుడు పద్ధతిలో కట్ చేయడం జరిగిందన్నారు. దీనిపైన మద్నూర్ సిడిపిఓ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదనీ, కావున సిఐటి యూ జిల్లా కమిటీ తరఫున తప్పుడు పద్ధతులకు పాల్పడుతు, అనేక విధాలుగా వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నది, జుక్కల్ ఏ డబ్ల్యు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ను సస్పెండ్ చేయాలని, వారి ఒక్కరోజు వేతనం ఇప్పించాలని పిడి కి ఇచ్చిన వినతి పత్రంలో, మీరు చర్యలు తీసుకొని ఎడల జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర కమిషనర్ హైదరాబాద్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కే. రాజనర్సు, సిఐటియూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 94 మంది

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.** మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం కామారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ కేంద్రంలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 126 మంది దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల వ్యవధిలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.



## ప్రఖ్యాత రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ

# శివాత్మికురాలు గుండం రామక్క విశిష్టత!

### శివరాత్రి సందర్భంగా..ఫిబ్రవరి 26,27, 28న గుండం రామక్క జాతర

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత







**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** దట్టమైన పాఖాల అటవీ ప్రాంతం ఒకప్పుడు కాకతీయుల ఏలుబడిలో ఉండేది. క్రీ.శ. 1213లో ఓరుగల్లు సామ్రాజ్యాన్ని పరిపాలించిన కాకతీయ చక్రవర్తి ప్రతాప రుద్రుని కాలంలో పాఖాల సరస్సుకు ఆనుకొని దట్టమైన గుట్టల మధ్యలో గల గుండంపల్లి ప్రాంతంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిర్మించబడింది. ఇక్కడ మహాశివరాత్రి సందర్భంగా జాగరణ, పూజలు జరుగుతాయి. పాఖాలను సందర్శించిన వారు తప్పక చూడవలసిన ప్రదేశం ఇది. అయితే, సరైన రహదారి, రవాణా సౌకర్యం లేక ఈ దేవాలయం నిత్య పూజలకు నోచుకోలేక పోతోంది. పర్యాటక ప్రాంతంగా వెలుగొందాల్సిన గుండంలోని ఆ గుడికి ఆదరణ, భద్రత లోపించింది. దీంతో నిధులున్నాయని ఆశతో కొందరు దుండగులు 1985లో బాంబులు పెట్టి శివలింగాన్ని ధ్వంసం చేశారు. అప్పటి నుంచి ప్రతి శివరాత్రికి నాగుపాము మూడు రోజుల పాటు శివలింగం ఉండే గదిపై ఉంటున్నదని నిర్వాహకులు చెబుతున్నారు. నేడు ఆ గుడి శిథిలావస్థకు చేరుకుంది. దేవాలయానికి సంబంధించిన భూమి ఐదు ఎకరాలు ఉన్నప్పటికి ఎవరూ పట్టించుకునే వారు లేక అన్యాక్రాంతమైంది. నర్సంపేట నుండి 20 కి.మీ, కొత్తగూడెం నుంచి 14కి.మీ దూరంలో గుండం శివాలయం ఉంటుంది. ఈ శివాలయం పక్కన వెంకటేశ్వర స్వామి గుడి, ఆంజనేయుని గుడి ఉండటం ఓ ప్రత్యేకత. రాజన్న భక్తులు గిరిజన శివారాధకురాలైన రామక్కకు ప్రత్యేకంగా పూజలు చేయడం ఇక్కడి విశేషం.

**గట్టి వంశీయుల దేవతామూర్తిగా....!**

పాఖాల కొత్తగూడెం మండలం గుండం తిమ్మాపురం గ్రామానికి చెందిన కోయ గిరిజన తెగలోని రామక్క గొప్ప శివ భక్తురాలు. రాముడికి శబరి (సవర) ఎలా భక్తురాలో ఈ ప్రాంతంలో రామక్క (కోయ) శివ భక్తురాలుగా కీర్తికెక్కింది. ఈమె గట్టి (ఇంటి) వంశస్థుల ఆడబిడ్డ. రామక్క ప్రతి రోజు గుండం చెరువులో స్నానం చేసి శివునికి పూజలు చేసేది. ఆ చెరువులో ఒక వెండి గుడి ఉందని అందులో బంగారు ఆభరణాలు ఉండేవని ప్రతీతి. రామక్క వంశీయులు పేరంటాలకు పోతున్నపుడు రామక్క దగ్గరకు వెళ్లి నగలు కావాలని కోరితే, ఆమె చెరువు లోపలి నుంచి బయటకు వచ్చి వారికి కావాల్సినన్ని ఇచ్చేది. వారు తిరిగి వాటిని ఇచ్చే ముందు ఒక ఇత్తడి తాంబాలంలో పెట్టి నీటిలో వదిలేవారు. ఈ విధంగా రామక్క గట్టి వారి వంశీయుల దేవతామూర్తిగా వెలిసింది. కొంతమంది స్వార్ధపరులు ఆమె వద్ద నగలు తీసుకుని తిరిగి ఇవ్వకుండా దుర్భాషలాడడంతో రామక్క ఆగ్రహించి మానవులు నీతివంతులు కారని, స్వార్ధపరులని శపించడంతో వారు రాళ్లుగా మారారని అంటారు. దీంతో నేటికీ గుండంలో స్నానం చేయడానికి ఎద్దు చర్మం కట్టుకొని వెళ్లే అనవాయితీ కొనసాగుతోంది. గ్రామస్థులు యేటా మొక్కజొన్న విరిసే సమయంలో సొప్ప కర్రలను కట్టగా కట్టి, అందులో మంగళ హారతిని పెట్టి నీటిలో వదిలేస్తారు. నేరుగా చెరువు మధ్య వరకు వెళ్లి అక్కడ మునుగుతుందని, సత్యం గల తండ్రివి అని మొక్కితే కోరికలు నెరవేరుతాయని వారి ప్రగాఢ నమ్మకం.

**ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాలి...!**

రామక్క పూజలు చేస్తున్న సందర్భంలో ఒకసారి భీముడు శివాలయంపై అడుగు పెట్టాడు. రామక్క 'ఎవరని...' గట్టిగా అరవడంతో గుడి ముందు భాగం సాక్షికంగా ఒరిగింది అని గుండం పరిసర గ్రామ ప్రజలు చెబుతున్నారు. రామక్కకు శివుడు కలలో కనిపించి కేవలం భక్తురాలిగానే ఉంటూ ఏ విషయాలు ఇతరులతో మాట్లాడినా నీకు గండం కలుగుతుందని హెచ్చరిస్తాడు. ఒకానొక సమయంలో ఒక ముసలమ్మకు చెప్పవలసి వస్తుంది. ఈ సూచన పాటించక పోవడంతో రామక్క శివైక్యం చెందుతుంది. ఆమె కోరిక ప్రకారం గుండం చెరువు పక్కన ఆచారానికి విరుద్ధంగా ఆమెను పాతి పెట్టారు. ఆ ప్రాంతాన్ని 'జడల రామక్క పోలు' గా పిలుస్తారు. ఆమె పొడుగ్గా కొప్పు జడతో, ముక్కుకు ముక్కెర, చెవులకు గంటీలతో, చీర చెక్కుకొని ఉండేదని అంటారు. ఆమె స్మృత్యర్థం ఐదేళ్ల కిందట విగ్రహం నెల కొల్పారు వారి వంశస్థులు. గుండం చెరువు లోతు ఏడు మంచాల నులక వేసిన తెలియదు అంటారు. గిరిజనులు, గిరిజనేతరులు కలిసి ప్రతీ యేడాది శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారు. గట్టి బాబు, గట్టి రమేశ్, నర్సింగరావు, దానం నారాయణ, గుళ్లపల్లి శ్రీను, బిట్ల శ్రీను, తోట మాధవ్, బిట్ల వేణు ఆలయ కమిటీలో ఉన్నారు. 2021 లో రాష్ట్ర పురావస్తు శాఖ వారు ఈ శివాలయాన్ని సందర్శించినట్లు ఆలయ కమిటీ వారు చెబుతున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేదు. ఒక్క శివరాత్రికి తప్ప గుండం శివాలయం ఉందన్న సంగతి బాహ్య ప్రపంచానికి తెలియకపోవడంతో అత్యంత నిరాదరణకు గురయింది. ఇటీవల పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క గుండం తన ములుగు నియోజక వర్గం కావడంతో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున రు. 20లక్షలు కేటాయించడం హర్షదాయకం. శిథిలమైన పురాతన గుడిని ఈ ఏడాది కొంత ఆధునీకరించారు. అలాగే గుండం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేస్తే బాగుంటుంది.



# నివాసపు గుడిసె ప్రమాద బాధితుడికి పరామర్శ

### మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి) అన్నారం గ్రామం లో నీ గొడుగు మర్రి తాండ కేలోత్ ధర్య కు చెందిన నివాసం ఉంటున్న గుడిసె విద్యుత్ తీగలు తలిగి షాట్ సర్క్యూట్ తో పూర్తి గా నివాసపు గుడిసె కలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న రామారెడ్డి మండల తాజా మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి వచ్చి పరామర్శించి 2000/- రూపాయలు ఆర్థిక సాయం మరియు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. రాగోతం రెడ్డి,గ్రామ నాయకులు బాపురావు,గణేష్,రవి, పీర్సింగ్, దయానంద్,కూడలి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం రావాలి





ఆర్ రామ్మూర్తి MA

**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు,ధనవంతులున్న ప్రతి ఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే.మనది గొప్ప ప్రజాస్వామికదేశం. అందులో ప్రపంచంలోనే అతి పెద్ద దృఢ,లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,నిమ్న,బడుగు,బలహీన వర్గాలప్రజలకు మేలుచేయుటకు,వారికి పాలకవర్గంలో చోటుకల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులనుపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజా స్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికి ఇంత శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి గావించిన పేదప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలు వహిస్తూ,అల్ప సంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్నిఅర్థంచేసుకొని, తమహక్కుల సాధనకై,తమప్రజలను మమేకంచేసుకుంటూ, చైతన్యపరుస్తూ ముందడుగువేసే ప్రయత్నంలో " విభజించి - పాలించు" అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగాచీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ,ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా,ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు.రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్పా! తమ ప్రజలకోసం చెయ్యాలనుకున్న పనులుహాచేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆవాస్తవంలేదు.

విద్య, ఉద్యోగవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,బడుగు,బలహీన వర్గాలప్రజలు వివిధరంగాలలో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికికృషిచేస్తూ,ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాలదృష్ట్యా, రాజకీయంగా ఎలాంటి సాహసాలకుహాపూనుకోవడం లేదనడంలో నిజంలేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజశ్రేయస్సు కాంక్షించి,రాజకీయంగా అడుగులువేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే,వారిపై రకరకాలుగా కక్ష్యసాధింపు కార్యక్రమాలకు నోచుకోని రాజకీయ మనుగడలేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్నలక్ష్యాలహాొరవేరనకు నోచుకోలేకపోతున్నారు.సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33శాతం రిజర్వేషన్స్ కలిగి ఉన్నారు.గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్నిరకాల కార్యకలాపాలలో పాల్గొంటూ "మాకు ఎవరు సాటి లేరు" అని నిరూపిస్తూ, చట్టసభలలో 50శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రాబోతుంది.కానీహాక్షేత్రస్థాయిలో అక్కడక్కడ " ఆడచాటు మగపెత్తనం",

రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన,వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనించడంహాలేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు."ఇంటికి దీపం ఇల్లాలు" అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం,అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారితెలివిని రుజువుచేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి, ఒక మహిళాశక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభాపాటిల్ దేశప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్,మాయావతి, జయలలిత,మమతా బెనర్జీ,వసుంధర రాజే, సుచేతాకృపాలాని,ఉమాభారతి,రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా,మంత్రులుగా,కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు.అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది.నిస్వార్థ

పూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యంరావాలి, ప్రతిఒక్కరికి రాజ్యాంగంపట్ల అవగాహన,హక్కులు,విధుల గురించి తెలిసి ఉండాలి.

సమాజంలో ఎవరిజనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని?జరగాల్సిన అభివృద్ధి ఎంత?ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి?తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలాఉంది?ఎక్కడ అన్యాయం జరుగుతుంది?వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి?ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి?ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి?ప్రతిపౌరుడు బాధ్యతా

యుతంగా ఎలా ప్రవర్తించాలి?సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి?ఇలా పలురకాల అంశాలపట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు,

రాజ్యాంగంపట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు,

పాఠశాల విద్య నుండి వారివయసుకు తగినట్లుగా ప్రతితరగతిలో పొందుపరిచి,ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింప

చేసేవిధంగా బోధనకొనసాగాలి.అలాగే ప్రసార

సాధనాల ద్వారా ప్రతిఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.శాస్త్ర,సాంకేతిక రంగాలలో వస్తున్నా పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతిఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకపక్షాలపైన ఎంతైనా ఉన్నది.సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువతఉన్నది. ప్రతిఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ల సౌకర్యం ఉండి,అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెసులుబాటున్నది. అలాంటి వనరుల్ని కాలక్షేపంకోసంహావెచ్చించ కుండా,రోజులో కొంతసమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను,స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలు,సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవితచరిత్రలను,వర్తమాన అంశాలు,వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబసభ్యులతో చర్చిస్తూ,చైతన్యము అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు,రచయితలు,కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు.పుస్తకపఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు.కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు.ఇలాగైతే భవిష్యత్ లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనం

పై ఆసక్తికనబరిచే కార్యకలాపాలకు పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ప్రస్తుతం

ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్ గా చలామణవుతూ రాజకీయనాయకులకు అనుచరులుగామారుతున్నారు.కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ,

ఒకరిపై మరొకరు పగలు,ప్రతీకారాలు ఏర్పరచుకొని విభిన్నరకాల సమస్యలబారిన పడుతున్నార

నడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.రాజకీయాలపట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతూ,నిస్వార్థ,నిష్పక్షపాత,అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకుచేరి బలంచేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నది.అలాగే "అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది.కావున ఆధోరణిలో అడుగులువేయాలి.ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయచైతన్యం కలిగి తమహక్కుల సాధనలో పోరాటపటిమనుచూపుతూ,అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తంచేస్తూ,

నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగేవిధంగా,అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.